RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను

MSG

మన సాక్షి పేపర్ & ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

మన సాక్షి

CONTACT

7095686969

9676333440

తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :06 గురువారం 05 జూన్ 2025

# రెండు దశలలో కులగణన



ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా జనాభా, కుల గణన రెండు దశల్లో జరుగనున్నది. చాలా కాలంగా వాయిదా పడుతున్న ఈ భారీ స్థాయి గణనకు తాత్కాలిక షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి2027 మార్చి 1 నుంచి దేశ వ్యాప్తంగా జనాభా గణనతో పాటు కుల గణన కూడా ప్రారంభంకానున్నది. అయితే జమ్ముకశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబర్ నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.కాగా, సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జాతీయ గణన నిర్వహించి జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్పీఆర్)ను అప్‌డేట్ చేస్తారు. 2011లో జరిగిన చివరి జనాభా గణనలో దేశ జనాభా 121 కోట్లకు పైగా నమోదైంది. గత పదేళ్లలో జనాభా 17.7 శాతం మేర పెరిగింది.

# ఏపీ కేబినెట్ నిర్ణయాలు



మన సాక్షి గొంతుక డెస్క్ అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏడాది పాలనలో 25 పేపర్ లెస్ కేబినెట్ భేటీలు నిర్వహించిన చంద్రబాబుకు మంత్రులు అభినందనలు తెలిపారు.శ్రీకాకుళంలోని ఉద్దానం, చిత్తూరు జిల్లా కుప్పంలోని పలు ప్రాంతాలకు ఆర్వో ప్లాంట్లకు నిధుల కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేయాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత ఏదైనా నేరం చేస్తే క్షమాభిక్ష రద్దవుతుంది.ఎస్పీఎఫ్ లో 248 కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ ఇవ్వడంతో పాటు ఆ మేరకు కానిస్టేబుళ్ల సంఖ్యను తగ్గించడానికి కేబినెట్ అంగీకారం తెలిపింది. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడపగా మార్చేందుకు ఇచ్చిన నోటిఫికేషన్ కు ఆమోదం తెలిపింది. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో పోలీసు అకాడమీకి భూమి ఉచితంగా బదిలీకి ఆమోదం తెలిపారు. ఏలూరులో నిర్మించే హైదరాబాద్ ఐ ఇన్ స్టిట్యూట్ కు మాజీ ఐఏఎస్ దమయంతి ఉచితంగా ఇచ్చిన భూమిని బదలాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు.

# యువతకు 8.5 లక్షల ఉద్యోగాలు..



మన సాక్షి గొంతుక డెస్క్ వైసిపి ప్రభుత్వంలో సాధించలేని పెట్టుబడులను చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం 11నెలల్లో సాధించిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ఉపాధి కల్పన మంత్రుల కమిటీ చైర్మన్ నారా లోకేష్ అన్నారు.క్షల కోట్ల విలువైన 78భారీ పరిశ్రమలు, 13,895 కోట్ల విలువైన 1,19,580 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 8.5లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

# ఆర్సీబీ విజయోత్సవసంబరాల్లోతొక్కిసలాట



మన సాక్షి గొంతుక డెస్క్ చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాట ఘటనలో 10 మంది అభిమానులు మృతి చెందగా... దాదాపు 50 మందికి పైగా గాయపడ్డారు.మృతుల్లో ఆరుగురు మగవారు, నలుగురు మహిళలు ఉన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో గాయపడిన అభిమానులకు బెంగళూరులోని బౌరింగ్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులను సీఎం సిద్ధరామయ్య పరామర్శించారు. ఇకపోతే దాదాపు 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ కప్‌ను ఆర్సీబీ దక్కించుకుంది. టైటిల్ గెలిచిన ఆనందంలో బెంగుళూరు అభిమానులు చిన్నస్వామి స్టేడియానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. బెంగళూరు విక్టరీ పరేడ్ నేపథ్యంలో ఫ్యాన్స్ ఎగబడ్డారు. మైదానం వద్దకు భారీగా అభిమానులు తరలిరావడంతో పోలీసులు కూడా చేతులెత్తేశారు. అభిమానుల తాకిడి విపరీతంగా పెరగడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో నలుగురు అభిమానులు అక్కడికక్కడే మృతి

# పాడి రైతులకు ఇక పండగే



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని పాడి రైతులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ఇందిరా డెయిరీ పథకం కింద ప్రతి లబ్దిదారుడికి రెండు గేదెలు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈక్రమంలో మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఈ పథకం అమలు తీరుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి కీలక ప్రకటన చేశారు.

# ఊహించని రీతిలో జనం వచ్చారు



మన సాక్షి గొంతుక డెస్క్ ఊహించని దానికన్నా ఎన్నోరెట్ల మంది జనం రావడం వల్లనే తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మీడియా సమావేశంలో చెప్పారు. స్టేడియం కెపాసిటీ 35 వేలు కాగా 2 3లక్షల మంది జనం తమ అభిమాన క్రికెట్ జట్టు విజయోత్సవంలో పాల్గొనడానికి స్టేడియం వద్దకు చేరుకున్నారని ఆయన చెప్పారు.తొక్కిసలాటలో 11 మంది చనిపోయారని, మరో 33మంది తీవ్రంగా గాయపడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు. 'ఇది చాలా తీవ్రమైన దుర్ఘటన. దాదాపు 14 మంది ఔట్‌పేషంట్లుగా చికిత్స తీసుకున్నారు. నేను బౌరింగ్ ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించాను. ఇలాంటి ఘటన ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదు.ఘటనపై ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది' అని ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో చేసిన ప్రకటనలో తెలిపారు. 'జనం ఊహించినదానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ మంది వచ్చారు. విధాన సౌధ ముందు దాదాపు లక్ష మంది జనం చేరారు. అయితే అక్కడ ఎలాంటి ఘటనా చోటు చేసుకోలేదు. అయితే చిన్నస్వామి స్టేడియం వద్దనే మరణాలు సంభవించాయి. కర్నాటక క్రికెట్ అసోసియేషన్ కానీ, ప్రభుత్వం కానీ ఎవరు కూడా ఇంత మంది జనం వస్తారని భావించలేదు. స్టేడియంలో 35 వేల సీటింగ్ కెపాసిటీ ఉంది. అంతకంటే కాస్త ఎక్కువ మంది వస్తారని మేము అనుకున్నాం. అయితే దాదాపు 2 3లక్షల మంది అక్కడ గుమికూడారు' అని ముఖ్యమంత్రి చెప్పారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ...



మనసాక్షి గొంతుకబచ్చన్నపేటకాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా వారు ఉంటారని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు జిల్లా సందీప్,యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్,నీల రమేష్,నల్ల మహేందర్,అఖిల్ మాల, ఉన్నారు...

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు




మన సాక్షి గొంతుక జనగామజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ,సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని పూసల భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇత ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జనగాం జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్ చారి, కృష్ణమూర్తి, కరుణాకర్, పరశురాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నూతనంగా ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.సన్నాహక కమిటీ ఏర్పాటుతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో తొమ్మిది మంది సభ్యులున్నారు.నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి (వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్(జనంసాక్షి),గూడూరు కరుణాకర్ (తెలంగాణ ముచ్చట్లు),కందుల నర్సింగరావు (జనం), వేముల నర్సింగం(జ్యోతి),కుచన సుప్రీం(టీ ఛానెల్), గోవర్ధన్ (దిశ) తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.



# జర్నలిస్టు ల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జర్నలిస్ట్ ల సమస్యలపై ముందుండి పోరాడే ఏకైక సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) అని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు.బుధవారం జనగామ పట్టణంలోని పూసల భవన్ వేడుకల మందిరంలో నిర్వహించిన సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లాలో సన్నాహక కమిటీని ఏర్పాటు చేశామని,గతంలో ఉన్న కమిటీ రద్దు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సన్నాహక కమిటీలో నీల నరేష్ బాబు,గూడూరు లెనిన్,చింతకింద కృష్ణమూర్తి,బొడ్డు రంజిత్,గూడూరు కరుణాకర్,కందుల నర్సింగరావు,వేముల నర్సింగం,కుచన సుప్రీం,గోవర్ధన్ లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా సన్నాహక కమిటీ సబ్యులు నీల నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్,బండి విజయ్ కుమార్,జిల్లా నాయకులు పర్శరాములు,నవీన్ చారి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్.. ఒకరి మృతి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 4 హైదరాబాద్ ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది భోజనం చేసిన తర్వాత 70 మంది రోగులకు వాంతులు డయేరియా వంటి లక్షణాలు కనిపించాయి. తీవ్ర అస్వస్థతో కిరణ్ అనే పేషెంట్ చనిపోయాడు. బాధితులను వెంటనే ఇతర వార్డులను తరలించి ఆసుపత్రి సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ నమూనాలను పరిశోధన కోసం ల్యాబ్ కు పంపినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపారు. అయితే 68 మంది ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఆహారంలో ఏదైనా కలిసిందా దీని వెనుక కుట్ర ఏంటి అపరిశుభ్రత కారణమా అనే కోణాలలో అధికారులు విచారణ ప్రారంభించారు.

## సర్దార్ కుటుంబాన్ని పరామర్శించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 4 హైదరాబాద్



కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులతో తాళలేక ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పరామర్శించారు. బాబా పసియుద్దీన్ అరాచకాలతో అతను పెట్టిన ఇబ్బందులతో సర్దార్ ఆత్మహత్య చేసుకున్నాడని కాంగ్రెస్ పార్టీ పెట్టే బాధలు భరించ లేక ఆత్మహత్య చేసుకున్న సర్దార్ ఆత్మ శాంతి చేకూరాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు త్వరలోనే ప్రజలు గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలకి బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. కాగా మృతుడికి భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.వారి చదువులకు బిఆర్ఎస్ పార్టీ నుంచి సహాయం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలి

ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 4 మండలంలోని నాగయ్య పల్లెలో కొంతమంది అగ్రకుల కులస్తులు భూకబ్జాదారులుగా అవుతారమెత్తి రెచ్చిపోయారు.ఏకంగా ఎస్సీల స్మశాన వాటికనే కబ్జా చేశారు. రెండు ఎకరాల భూమిలో ఆది నుంచి గ్రామంలోని మాదిగ కులస్తులు స్మశాన వాటికగా ఏర్పాటు చేసుకొని సమాధులు నిర్మించారు.ఈ భూమిపై కన్నేసిన వ్యక్తులు మంగళవారం గుర్తుతెలియని రెండు జెసిబిలను తీసుకువచ్చి సమాధులను తొలగించి స్మశానవాటికలోకి అక్రమంగా ప్రవేశించి భూమిని చదును చేశారు.దీనిపై పోలీసు అధికారులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకాలను శాంతింపజేసి కబ్జాదాలపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు బాగాజీ రజనీకాంత్,జినుక అశోక్,మాదాసి ప్రభాకర్, మాదాసి ఎర్ర సూరయ్య,మాదాసి కృష్ణ, మాదాసి సాంబయ్య,మాదాసి సుధాకర్,సంగి యాకయ్య,గిన్నారపు భాస్కర్, మాదాసిరాజు,మాదాసి మల్లయ్య,మాదాసి రాహుల్ తదితరులు పాల్గోన్నారు.

## బాచుపల్లి లో మహిళా హత్య బ్యాగులో మృతదేహం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 4 హైదరాబాద్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచుపల్లి విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీలో రెడ్డి లాబొరేటరీ గోడపక్కన పడేసిన ఓ బ్యాగులో గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని బాచుపల్లి పోలీసులు గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ జె ఉపేందర్ బ్యాగును పరిశీలించగా అందులో మహిళ మృత దేహం కనుగొన్నారు. మహిళ వయస్సు 25 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని మెరూన్ కలర్ పంజాబ్ డ్రెస్ ధరించి ఉందన్నారు. ఎక్కడో హత్య చేసి తీసుకు వచ్చి ఇక్కడ మృతదేహాన్ని పడేసినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి హత్యకు గల కారణాలు విశ్లేషించే పనిలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జే ఉపేందర్ మీడియాకు తెలిపారు.

## కంటోన్మెంట్ పరిధిలో 50 లక్షలతో నీటి సరఫరా పైపులైన్ పనులు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 4 హైదరాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని ఐదో వార్డ్ జ్యోతి కాలనీలో 50 లక్షలతో నూతనంగా నిర్మించిన నీటి సరఫరా పైపులైను పనులను మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ తో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయమని స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కంటోన్మెంట్ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మట్టెలు అందజేత.

మన సాక్షి గొంతుక ప్రతినిది బచ్చన్నపేటమండలంజనగాం జిల్లా బచ్చన్నపేటమండలంవాస్విక్ ఫౌండేషన్ వారి వితరణచేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందినకళ్యాణం నర్సవ్వ బాల్ నర్సయ్య గార్ల కుమార్తె రేణుక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి మరియు నూకల నర్సిరెడ్డి ,శివరాత్రి మహేష్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది,ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇవ్వడం జరిగింది,అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సహాయం అడగగానే వెంటనే స్పందించి పుస్తే మట్టెలు అందించి సహకారం అందించినందుకు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఫౌండేషన్ సభ్యులకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అని తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 05 జూన్ 2025

# అందరికీ అండగా ఉంటా



మన సాక్షి గొంతుక ప్రతినిధి వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరంద రూ భాగస్వాములు కావాలన్నారు.గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు.పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం...

ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 4( మన సాక్షి గొంతుక):వనపర్తి జిల్లా కేంద్రంలోమాలగుట్ట 6 వ వార్డు కు చెందిన చాకలి గొడుగు సంతోషమ్మ గారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మాలగుట్ట 6వ వార్డుకు చెందిన చాకలి గొడుగు సంతోషమ్మ క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య జి.జె.శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ రవి యాదవ్ నక్క రాములు విభూతి నారాయణ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ యువజన కాంగ్రెస్ నాయకులు గోకం భాస్కర్ నందిమల్ల నిఖిల్ చంద్ర శివ అందరు కలిసి మరణిం చిన చాకలి గొడుగు సంతోషమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ద్యారపోగు వెంకటేష్టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్.




# పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 4 ఉమ్మడి జిల్లా పట్టణం నందు శ్రీ విజయ సేవా సమితి అనాధ ఆశ్రమంలో 50 మందికి అనాధలకు వృద్ధులకు వాస్తవులు నంది మండలంలో నివసిస్తున్న పివి ప్రసాద్ పసుపులేటి పివి సుధాకర్ పసుపులేటి తన తండ్రి కీర్తి శేషులు పసుపులేటి బ్రహ్మం రిటైర్డ్ టీచర్ జ్ఞాపకర్తం పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేయడం జరిగినది ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మాట్లాడుతూ ఇలానే ప్రతి సంవత్సరం కూడా వారు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు అలానే ఇంకా ఎంతో మంది పేదలకు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అవసరమైన సేవలు అందిస్తున్నామని ఎంతోమందికి సేవచేసే అదృష్టం ఇలా రావడం చాలా సంతోషమని ట్రస్టు ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ తెలిపారు శ్రీ విజయ సేవ సమితి నిర్వాహకుడు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులకు సహకరించిన పివి ప్రసాద్ పసుపులేటి పివి సుధాకర్ పసుపులేటి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ పివి ప్రసాద్ పసుపులేటి పివి సుధాకర్ పసుపులేటి అడ్వకేట్ పొలిమేర మహేంద్ర కుమార్ జిటి కుమార్ పసుపులేటి శ్రీనివాసులుపసుపులేటి శ్రీనివాసులుశామీర్ బాషా చిన్న వీరయ్య ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రాజీవ్ యువవికాసం నిరుద్యోగుల ఉపాధికి ఊతం పాండురంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

నిరుద్యోగ యువతకు ఊతం కాంగ్రెస్ ప్రభుత్వం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు.

బుధవారం ఒక ప్రకటనలో..

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో

గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు అని

ఏడాదికి ఒకటో.. రెండో ఇచ్చినా.. అందులో కొన్ని పేపర్‌లీక్స్‌తో వాయిదాపడుతూ వచ్చాయి.

దీంతో ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు అడియాశలే అయ్యాయి.

మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు గత బీఆర్ఎస్ సర్కారు

కార్పొరేషన్ రుణాలను కూడా ఇవ్వలేదు. అటు ఉద్యోగాలు లేక.. ఇటు ఉపాధి లేక నిరుద్యోగుల జీవితాలు నీరుగారిపోయాయి.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నది.

ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే.. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చింది.ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనుకబడిన వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. గతానికి భిన్నం రూ. 50 వేల నుంచి రూ. 4లక్షల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది.నిరుద్యోగులపై భారం లేకుండా గతంలో ఉన్న సబ్సిడీని రివర్స్ చేసి..

70 శాతం ప్రభుత్వం, 30 శాతం లబ్ధిదారుడు భరించేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నది.రాజీవ్ యువ వికాసం పథకం కింద 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 8,000 కోట్లు కేటాయించింది. నిరుద్యోగులనుంచి దరఖాస్తులను ఆహ్వానించింది.

కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే.. అర్హత ఉంటేనే సాయం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఈ సాయంతో నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి అటు తన కుటుంబానికి, ఇటు రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలిచేలా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తున్నది.

రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో 5 లక్షల మంది

నిరుద్యోగు యవకులు వ్యాపారస్తులుగా మారితే

రాష్ట్ర జీడీపీ కూడా గణనీయంగా పెరుగనతుందని ఆయన తెలియజేశారు

# సమాజంలో న్యాయవాద వృత్తికి ప్రత్యేక స్థానం ఉంది:

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి శంకర్‌పల్లి సమాజంలో న్యాయవాద వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని ఆ దిశగా న్యాయం కోసం పరితపిస్తూ ముందుకెళ్లటం అభినందనీయమని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో సీనియర్ న్యాయవాది ఉపేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన నూతన 'యూ జె'లా ఛాంబర్ ని ఎమ్మెల్యేతో మాజీ మంత్రి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందేలా చొరవ చూపాలన్నారు. సమాజంలో న్యాయవాద వృత్తికి ఎంతో గౌరవం ఉందని అటు కక్షిదారునికి, ఇటు న్యాయ మూర్తులకు మధ్య ఉంటూ న్యాయం కోసం పనిచేయటం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రాంతంలో సీనియర్ లాయర్ గా ఉపేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని, మరింతగా రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉపేందర్ రెడ్డి సోదరులను అభినందించారు. యువ న్యాయవాదిగా ఉపేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి లకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు మహేందర్ రెడ్డి, శారద, మాజీ జడ్పీటీసీ నారాయణ, మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ మార్కెట్ చైర్మన్లు ప్రకాష్, మాణిక్ రెడ్డి, పాపారావు, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, శ్రీధర్, సురేష్, నరసింహా రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, బాల కృష్ణ, ముకుంద రెడ్డి, కృష్ణ రెడ్డి, చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఘనంగా వేణుగోపాల్ గీత పెళ్లిరోజు వేడుకలు...





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ ఘనంగా మీసేవ వేణు గీతల పెళ్లిరోజు వేడుకలు బుధవారం రోజున అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ పెళ్లి రోజు వేడుకలకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వేణు శ్రేయోభిలాషులు రాజకీయ నాయకులు నరసాపురం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వేణు గీతలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తడుక వేణు మాట్లాడుతూ ఈరోజు ఇందరి శ్రేయోభిలాషుల మధ్య పెళ్లి రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వీరందరి ఆశీర్వాదం పొందడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాల శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సమతా ప్రకాష్

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్‌పెట్ గ్రామం ఆవుల చిన్న అంజయ్య గార్డెన్స్ లో యాదయ్య వెడ్స్ అనన్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోళ్లపడకల్ చేపాంగి ప్రవీణ్ ఇంద్రమ్మ కమిటీ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులుగదగుటి హరి కృష్ణ ముదిరాజ్ మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూర్ రాజు ,మహేశ్వరం మండల్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ పెంజర్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,చేపాంగి మలేష్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# వివాహ వేడుకలో కార్మిక నేతల ఆశీర్వాదం

శంషాబాద్, జూన్ 4 (మన సాక్షిగొంతుక):అమీర్‌పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన వడ్డమోని నరేష్ మరియు సంధ్య వివాహ మహోత్సవంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ శంషాబాద్ మండల అధ్యక్షులు, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ మెంబెర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ"వివాహ బంధం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైనది. నరేష్, సంధ్యలు జీవితాంతం ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలి. వారికి మేం ఆశీర్వాదాలు తెలియజేస్తున్నాం. ఇలాంటి శుభ సందర్భాల్లో కార్మిక నాయకులు భాగస్వాములవడం ఆనందంగా ఉంది," అని తెలిపారు.ఈ వేడుకలో శ్రీనివాస్ ముదిరాజ్, కన్నా రాజు, శ్రీను చారి తదితరులు కూడా పాల్గొని, వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.వధూవరులు తమ వివాహంలో పాల్గొన్న అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లు కల కాదు... నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



నర్కుడలో 85 మందికి ఇళ్లకు భూమిపూజ, ధృవీకరణ పత్రాల పంపిణీ %-% పేదల కళ్లలో ఆనందం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జూన్ 4 (మన సాక్షి గొంతుక):పేదలకు సొంత ఇంటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో 85 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనుల కోసం భూమిపూజ నిర్వహించడంతో పాటు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ"కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. అలాంటి కలను సాకారం చేసే ఘట్టానికి మనం వచ్చాం. రూ. 5 లక్షల సహాయంతో ఇల్లు నిర్మించుకునే అవకాశం ఇవ్వడం దేశంలోనే ఉదాహరణకరం. ఇది పేదల జీవితం మార్చే నిర్ణయం." అని పేర్కొన్నారు.అలాగే, "ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగింది. నిజంగా అర్హులైన వారికి ఇళ్లు మంజూరయ్యాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పథకం లబ్ధిదారులు సంతోషంతో స్పందిస్తూ తమ కలల ఇల్లు ప్రారంభమవుతోందంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# బూత్ స్థాయిలో మోదీ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## శంషాబాద్‌లో బీజేపీ వర్క్‌షాప్ కీలక నేతల సూచనలు




శంషాబాద్, జూన్ 4 (మన సాక్షి గొంతుక):రాష్ట్రంలో బీజేపీ శక్తిని బలపరచేందుకు, కేంద్రంలో మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్న లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా స్థాయి కార్యశాల (వర్క్‌షాప్) నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ అభయ్ పాటిల్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ అశోక్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవల మహేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,అభయ్ పాటిల్ మాట్లాడుతూ, "కేంద్రంలో 11 ఏళ్లుగా కొనసాగుతున్న మోదీ పాలన దేశంలో సామాన్యుడి జీవితాన్ని మారుస్తోంది. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చాయి. వీటిని రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఓటరుకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది" అన్నారు.బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ"యువత బలమే పార్టీ బలం. బీజేవైఎం శక్తిని పెంచేందుకు ప్రతి బూత్ స్థాయిలో యువ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలి. మోదీ పాలనలో యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు ఎలా పెరిగాయో వివరించాలి. తెలంగాణలో యువతను బీజేపీ వైపు తిప్పే సమయం ఇదే," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు, మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బూత్ వారీ కార్యాచరణపై చర్చలు, ప్రణాళికలు రూపొందించడం జరిగింది. కేంద్ర పథకాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో అవగాహన కల్పించారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:భూ వివాదాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుర్రంపోడు మండల తహసిల్దార్ పీ శ్రీనివాస్ అన్నారు.బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా నిర్దేశించిన తేదీలలో రెవెన్యూ సిబ్బంది చేత రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఆయా గ్రామాల్లోని రైతులు రెవెన్యూ సదస్సులకు హాజరై తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు.ఈ సదస్సులలో భూమి రికార్డుల సవరణ,విస్తీర్ణ మార్పులు,జాబితాలో ఉండి సర్వే నెంబర్లు గల్లంతు కావడం, పట్టాదారు పాసుబుక్కులు రాకపోవడం,సాదా బైనామాలు, అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు మొదలైన సమస్యలను గురించి అధికారులు పరిష్కారం చేస్తారని మండలంలోని రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల,పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న,ఏవో మాధవరెడ్డి,ఆర్ ఐ నజీర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వనమాల కామేశ్వర్,రేపాక లక్ష్మీపతి,రెవెన్యూ సిబ్బంది, వెలుగు సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు విద్యపై అవగాహన కల్పించిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణంలోని గ్రైన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న చిన్నారులు బాలబాలికలతో విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు చదువుకోవాలని దగ్గర్లో ఉన్న గవర్నమెంట్ స్కూల్స్ లో చేర్పించేందుకు ఎలాంటి సమస్యలు ఉన్న మేము అండగా ఉంటామని జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకార అందిస్తామని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మరియు టీం సభ్యులు పాల్గొని విద్యపై అవగాహన కల్పించారు.నిరుపేద కుటుంబంలో ఉన్న బాల బాలికల కు చదువుపై అవగాహన కల్పించి గవర్నమెంట్ స్కూల్లో విద్యనందించేందుకు దగ్గరలో ఉన్న పాఠశాలలో మాట్లాడేందుకు పిల్లలకి వారి కుటుంబాలకు విద్యపై అవగాహన కల్పించారు.పట్టణంలో ఇంకెక్కడైనా చదువుకోకుండా నిరుపేద కుటుంబాల పిల్లలు ఉంటే మాకు సమాచారం అందిస్తే వారికి మేము దగ్గరలో ఉన్న స్కూలుకు చేర్పించడానికి ప్రయత్నం చేస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ మీ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నిరుపేద కుటుంబాలలో గుడిసె వాసులలో నివసిస్తున్న బాల బాలికలకు చదువుపై అవగాహన కల్పించాలని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు సహకారం అందించవలసిందిగా ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.

## నియో విజన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో

# ఉచిత కంటి పరీక్షలు



జూన్ 4 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కోరటికల్ గ్రామంలో శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు శ్రీరాముల అత్రి ఆధ్వర్యంలో హబ్సిగూడ లోని నియో విజన్ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం సహకారంతో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు శ్రీరాముల అత్రి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పిన మాట ప్రకారం ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవాలని కంటి చూపు తేడా అనిపిస్తే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని కోరారు,కన్న తల్లి లాంటి స్వంత ఊరి ప్రజలకు నా వంతు సేవలు అందించే ఉద్దేశ్యంతో నియో విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు,గ్రామ ప్రజలు, మహిళలు,వృద్ధులు ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు,సూర్య,నియో విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్ కుమారుడు లోకేష్ గౌడ్ వివాహం సిద్దిపేట సమీపంలో ఓ వేడుకల మందిరంలో జరగగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆ వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ:



## కప్ప పహాడ్ గ్రామంలో 98 ఎకరాల మిగులు

# భూమిని పేదలకు పంచాలి

మండల సిపిఎం కార్యదర్శి బుగ్గ రాములు కమిటీ సభ్యులు జంగయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:కప్పపహాడ్ గ్రామంలోని 98 ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచాలని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో రెవెన్యూ భూ సదస్సు నిర్వహించారు. తదనంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ సమస్యలు



పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య మాట్లాడుతూ.. కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల బినామీ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా భూ పోరాటం చేసి స్థానిక ఇబ్రహీంపట్నం కోర్టు, జిల్లా కోర్టు, సుప్రీంకోర్టులో కూడా ఈ భూమికి సంబంధించిన 50బి ని రద్దు చేస్తూ ప్రజలకే తీర్పు వచ్చిన ప్రభుత్వం అధికారులు మాత్రం పేదలకు భూమి పంచాలని అధికారులకు మొరపెట్టుకున్న కాలయాపన చేయడం సరికాదన్నారు. సిపిఎం పార్టీగా ఈ భూమిపై అనేక పోరాటాలు చేసి జైలు జీతం గడిపిన సందర్భంగా ఈ భూమి కోర్టు తీర్పు ప్రజలకు అనుకూలంగా రావడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఈ సమస్యను పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా ఈ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కప్పపహాడ్ సర్వే నెంబర్ 104 లో 25 మంది రైతులకు 2005లో అసైన్మెంట్ పట్టాలు ఇచ్చిన వారికి ఆన్ లైన్ లో పొందుపరచలేదు. వెంటనే ఆన్ లైన్ లో పొందుపరిచి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. భూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆర్భాటంగా భూసదస్సు నిర్వహించిన సమస్యలు నేటికీ పరిష్కరించకుండా ఉందన్నారు. అలా కాకుండా మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కప్పపాడు గ్రామ కన్వీనర్ ప్రభుదాస్, శాఖ కార్యదర్శి విగ్నేష్, సిపిఎం నాయకులు దాసు, సురేష్, బిక్షపతి, దాసు, స్వామి, రవి, జంగయ్య, సురేష్, యాదయ్య, చెన్నయ్య, సత్యనారాయణ, పర్వతాలు, ఆనంద్, మహంకాళి, సంజీవ, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మోడల్

# కూరగాయల మార్కెట్ ఏర్పాటు

-స్థలాన్ని పరిశీలించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మోడల్ కూరగాయల మార్కెట్. స్థలాన్ని




పరిశీలించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . అనంతరం యాచారం రైతు వేదికలో రైతులకు నాన్యమైన విత్తనాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ డాక్టర్ గోపి,కమిషన్ సభ్యులు భవాని రెడ్డి,కేవి ఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహా రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, డివిజన్ వ్యవసాయ అధికారి సుజాత, ఎమ్మార్వో అయ్యప్ప,ఎంపీడీఓ శైలజ, బి.ఎన్.ఆర్. ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్, శేఖర్ మామ, శ్రీనివాస్ రెడ్డి, అమృత సాగర్ ,యాచారం మండల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంచాల మండలానికి చెందిన 93 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుండెమోని జయమ్మ, బైరిక రమాకాంత్ రెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఎడమ నరేందర్ రెడ్డి ,జెనిగే వెంకటేష్, కావలి శ్రీనివాస్, మిద్దె శ్రీనివాస్ గౌడ్ ,కారింగుజంగయ్యగౌడ్, ముచ్చర్ల వెంకటేష్, మహేందర్ ,పెర్క మూర్తి ,పల్లాటి జయానందం ,ఎర్పుల రాజు, బాలు నాయక్ ,గజ్జిఐలయ్య ,గుడ్డిమల్ల చంద్రయ్య, బద్దుల బాలయ్య ,మార సురేష్ ,లొంగారి మల్లేష్, కందకట్ల జైపాల్ రెడ్డి ,కిషన్ నాయక్ ,వస్పరి కుమార్, కసరమోని రాజేష్, పాండాల శ్రీనివాస్, చేతల్ల సతీష్ ,రాచకొండ సురేష్ ,రావుల భాషయ్య ,కంబాలపల్లి బుగ్గరాములు, దాసరమోని అశోక్, పూజరి ప్రభాకర్ ,నవీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లలో ఆశ లకు అవకాశం ఇవ్వాలి

మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లలో ఆశ లకు అవకాశం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని ఆశ యూనియన్,ఐఎన్.టియూసి అనుభంధ సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఆశా వర్కర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వితంతు పెన్షన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే కడియం ను కోరినట్లు తెలిపారు.దానికి వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీ.శ్రీదేవి,వి.అనిత,సుమలత,భాగ్య,సుగుణ,ఉమా పాల్గొన్నారు.

## అశోక్ తేజ కు అభినందనలు

# తెలిపిన తౌర్ర విష్ణు

జూన్ 4 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(యం)మండల కేంద్రంలోని సరస్వతి



విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ సుద్దాల అశోక్ తేజకువారి కలం%ొ% వారి గళం%ొ %స్వరాష్ట్ర ఉద్యమ భాస్వరం. వారి ఆట%ొ% వారి పాట%ొ%పోరాటాలకు రాచబాట. అటువంటి తొమ్మిది మందికవులు,కళాకారులు, సాహితీవేత్తలలో మన పద్మశాలి ముద్దు బిడ్డ,సుద్దాల అశోక్ తేజ కూడా ఒక్కరు కావడం గర్వకారణం,తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన సుద్దాల అశోక్ తేజ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రూ కోటి నగదు పురస్కారం అందుకున్న శుభ సందర్భముగా రాష్ట్ర ప్రజల తరపున,నేతన్నల తరఫున, తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం గర్వకారణం,సుద్దాల అశోక్ తేజ అన్నకు శు భాకాంక్షలు,శుభాభినందనలు తెలియజేశారు,